# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**గురువారం, మార్చి 10, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- III నంబరు -- 3**

**శక సంవత్సరం – 1932, ఫాల్గుణం – 19**

## THURSDAY, THE 10th MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—III No. - 3**

***19 - Phalgun, 1932 - S.E.***

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : పదునైదవ రోజు)**

గురువారం, మార్చి **10, 2011**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం

2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి

3. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

4. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

---------

(సభ ఉ. 9.00 గం.లకు ప్రారంభమైనది)
( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## సభా కార్యక్రమం

MR. DEPUTY SPEAKER: You are already ready.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (మైక్ లేకుండా ) (పొన్నూరు) : రెడీగా ఉన్నాం సార్. నిన్న అర్థాంతరంగా మంత్రి గారి సమాధానం పూర్తికాక ముందే సభను ముగించి వెళ్లిపోయారు.

MR. DEPUTY SPEAKER: I am surprised at what you are saying. No. The Minister had replied and the Hon'ble Chief Minister also had replied. Only after that we have adjourned the House.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ఒక డిమాండ్‌కు కూడా మంత్రి గారు రిప్లై ఇవ్వలేదు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అలా మాట్లాడకండి నరేంద్ర కుమార్ గారు. దాదాపు మనం మూడున్నర గంటల పాటు రైతాంగం సమస్యలపై చర్చించుకున్నాం.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : మేము రైతులకు బోనస్ గురించి అడిగాం. బోనస్ గురించి మంత్రి గారు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ ఆ విషయాన్నే అసలు ప్రస్తావించలేదు.

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER: I am in receipt of adjournment motions.

The Adjournment Motion given notice of by Sri M. Sridhara Krishna Reddy garu regarding the need to discuss the consequences with the construction of the Thermal Power Plants in the State is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the alleged denial of permission for the Millennium March and the hardships caused is also disallowed.

The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to solve the problems of the people brought to the notice of the Government by disposing off applications received during the Racha Banda programme is also disallowed.

All the adjournment motions are disallowed. We go into Questions. Question No. 41 (3631).

శ్రీ డి. నరేంద్ర కుమార్ : (మైక్ లేకుండా) : సబ్సిడీని బ్రహ్మాండంగా పెంచామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇంత వరకు రైతులకు డబ్బులు ఇవ్వలేదు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దాదాపు మూడున్నర గంటల సమయాన్ని చర్చ కోసం ప్రశ్నోత్తరాల నుండి మనం సుదీర్ఘమైన చర్చలోకి మీ కోరిక మేరకు వెళ్లాం.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : కానీ ప్రయోజనం లేదు సార్. రైతుకు ధైర్యం ఇచ్చే విధంగా ప్రభుత్వం ఒక మాట కూడా చెప్పలేదు సార్.

MR. DEPUTY SPEAKER: I think you all satisfied. I think we had substantial discussion on that. Let us leave it at that.

(Interruptions)

All the adjournment motions are disallowed. We move into Question Hour. Yes. Please co-operate.

(At this juncture, some of the Hon'ble Members belonging to TDP surrounded the Podium.)

MR. DEPUTY SPEAKER: Please co-operate.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు (మైలవరం) : రైతు సమస్యలపై పూర్తిగా చర్చించలేదు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అవునండి. మనం ఆ అంశాన్ని నిన్ననే చర్చించుకున్నాం కదా! మూడున్నర గంటలు ఆ అంశంపై చర్చించాం. You should co-operate. నష్టపరిహారం గురించి, ధాన్యం కొనుగోలు గురించి, బోనస్ గురించి అన్నింటిపైన ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు సమాధానం చెప్పారు. Yes. You should co-operate. Yes. Minister for Legislative Affairs.

శ్రీ డి. శ్రీధర్ బాబు (శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి) : అధ్యక్షా, నిన్న సభలో క్వశ్చన్ అవర్‌కు సంబంధించిన రెండు ప్రశ్నలను క్లబ్ చేసి, షార్ట్ డిస్కషనే గాక అర గంట డిబేట్‌తో పాటు పూర్తి స్థాయిలో రైతాంగం సమస్యలపై చర్చ జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ప్రతి విషయానికి సమాధానం చెప్పడం జరిగింది. సమాధానంతో పాటు రైతులకు సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందనే విషయాన్ని మరొకసారి సభ ద్వారా అభయం ఇవ్వడం జరిగింది. అయినా గానీ గౌరవ సభ్యులు అనేకసార్లు చెబుతున్నప్పటికీ కూడా ఈ విధమైన కార్యక్రమాన్ని చేయడం సరికాదు. మరొకసారి వేరే రూపంలో వచ్చినట్లైతే, మీకు తప్పకుండా సమాధానం చెబుతాం. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడుతుందని మీకు మరొకసారి ఈ సభ ద్వారా రైతులకు తప్పకుండా చెప్పడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: Please co-operate. వేరే రూపంలో అంటే, he meant a different form, the way you would all apply to the House.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : కౌలు రైతుల గురించి మాట్లాడలేదు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కౌలు రైతుల గురించి కూడా నిన్న సభలో చర్చించుకున్నాం కదా మనం. Please co-operate. Please co-operate. రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించుకున్నాం నిన్న సభలో మనం. We discussed in detail. ప్రభుత్వం తరపున రైతులకు ఇవ్వగలిగేది already announce చేశారు కదా! Please co-operate. నిన్న రైతాంగం సమస్యలపై సభలో చర్చించుకున్నాం. We have given ample time and ample opportunity. గౌరవ సభ్యులు చాలా మంది ఆ చర్చలో పాల్గొన్నారు. మంత్రి గారు కూడా ఇప్పుడు మీకు అప్పీల్ చేశారు కద! Please co-operate. Let the Question Hour go on. Please co-operate.

(ప్రతిపక్ష పార్టీకి చెందిన సభ్యులు సర్వ శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, దేవినేని ఉమా మహేశ్వర రావు, బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి, పి. అబ్దుల్ ఘని, అంబటి బ్రాహ్మణయ్య,శ్రీమతి టి. వనిత, శ్రీమతి హెచ్.హేమలత తదితరులు ప్లకార్డులు చేతబూని, " ధాన్యానికి మద్దతు ధరపై రెండు వందల బోనస్ ఇవ్వాలి, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి, ఇన్‌పుట్ సబ్సిడీని పెంచాలి " అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

MR. DEPUTY SPEAKER: The House is adjourned for half-an-hour.

(Then the House adjourned at 09.07 a. m)

ఉ.9.50

( విరామం అనంతరం సభ తిరిగి ఉ.9.55 గం.లకు ప్రారంభమైనది)

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

★★★

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి
## (కొనసాగింపు)

( తెలుగు దేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకొని ' వ్యవసాయ పెట్టుబడులపై వ్యాట్ రద్దు చేయాలి, తీవ్ర సంక్షోభంలో రాష్ట్ర రైతాంగం, వెంటనే ధాన్యానికి రూ.200 ల బోనస్‌ని ప్రకటించాలి, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి, కౌలు రైతులకు నష్టపరిహారాన్ని నేరుగా ఇవ్వాలి, ఇన్‌పుట్ సబ్సిడీని పెంచాలి' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ , నినాదాలు చేయసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నిన్న చాలా సేపు చర్చించుకున్నాము. మళ్లీ ఇదేమిటి? నిన్న మూడున్నర గంటలు చర్చించుకున్నాము.

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు ' రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వలేని ప్రభుత్వం నశించాలి' అంటూ నినాదాలు చేయసాగారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ప్రభుత్వం నుండి ఎవరయినా మాట్లాడండి.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖ మంత్రి)ః అధ్యక్షా, ప్రధానమైన సమస్యలు, ప్రశ్నల రూపంలో మనకు అనేకం ఉన్నాయి. అన్ని పార్టీల వారి సమస్యలు ఇందులో ఉన్నాయి. ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరగాలి. ప్రభుత్వం నుండి సమాధానం రాబట్టి ఆయా ప్రాంతాల ప్రజల అవసరాలకు మేలైన కార్యక్రమాలు చేయాలని ప్రతీ సభ్యుడు ఆలోచన చేస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో శాసన సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు తెలిపే సమాధానాల వల్ల తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎదురు చూస్తున్నారు. ఈ రోజు ప్రశ్నోత్తరాల సమయం ఉదయం 9 గంటల నుండి చూస్తే, ఇప్పుడు ఉ.10.00 అయింది. ఒక గంట వృధా అయిపోయింది. తమ ద్వారా ప్రతిపక్ష పార్టీకి చెందిన సోదర సభ్యులను కోరేదేమంటే, ప్రశ్నోత్తరాల సమయాన్ని జరుపుకుందాము. కాబట్టి అవకాశం ఇవ్వండి. మంత్రి గారు సమాధానం చెప్పడానికి తయారుగా ఉన్నారు. ఈ సమస్యల పట్ల కూడా వారు చర్చించే అవకాశం ఉంటుంది. శాసన సభను సజావుగా నడిపించుకుందాము. ఈ సభ ఏ విషయాన్ని చర్చించాలన్నా దానిని చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పడానికి తయారుగా ఉంది. దయచేసి గౌరవ సభ్యులను తమ ద్వారా కోరేదేమంటే, ప్రశ్నోత్తరాల సమయాన్ని వినియోగించుకోమనండి. దీని ద్వారా ప్రజలకు మేలు చేసే కార్యక్రమం అందరం కలిసి చేద్దాము. ఈ విధంగా అడ్డుతగిలే కార్యక్రమం చేయవద్దని గౌరవ సభ్యులను తమ ద్వారా కోరుతున్నాను.

ఉ.10.00

( కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్ద నిలబడి 'రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్ద నిలబడి 'వ్యవసాయోత్పత్తులపై 'వ్యాట్' రద్దు చేయాలి' అన్న ప్లకార్డులను ప్రదర్శించారు )

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నిన్న ఈ అంశంపై మూడున్నర గంటల పాటు చర్చించాం. మీరు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి గారు, సంబంధిత శాఖ మంత్రి గారు సమాధానం చెప్పారు. దయచేసి మీ మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి.

(అంతరాయం)

( కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్ద నిలబడి 'రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి' రైతులకు రెండు వందల రూపాయల బోనస్ ఇవ్వాలి అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER : We will be forced to dispense with the question hour. Please cooperate. దయచేసి గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే, మీ మీ స్థానాల్లోకి వెళ్లి కూర్చోండి. మరో మారు చర్చించుకోవచ్చు.

(అంతరాయం)

The House is adjourned for fifteen minutes.

(Then the House adjourned at 10.02 a.m.)

ఉ.11.00

(విరామం అనంతరం సభ ఉదయం 11.03 గంటలకు పునఃప్రారంభమైనది)
( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)
★★★

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి
(కొనసాగింపు)

(సభ ప్రారంభం కాగానే టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి .. రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అంటూ పెద్ద పెట్టున పదే పదే నినాదాలు చేశారు.)

MR. DEUPTY SPEAKER: Once again I am appealing to the Members... దాదాపుగా మూడున్నర గంటల పాటు దీన్ని గురించి నిన్న మనం సుదీర్ఘంగా చర్చించుకోవడం జరిగింది. రైతుల సమస్యపై ప్రభుత్వం తరపు నుంచి కూడా సమగ్రంగా మీకు సమాధానం వచ్చింది. దయచేసి మీరు సహకరించండి.

(ఈ దశలో పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు ... పంట నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలి, రైతులను ఆదుకోని ప్రభుత్వం నశించాలి, రైతులకు రూ.200 ల బోనస్ ప్రకటించాలి ... అని రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సభలో ప్రదర్శిస్తూ పదే పదే నినాదాలు చేయసాగారు.)

You should all co-operate. Please, co-operate with the Chair. We have lost substantial time. దయచేసి అందరూ సహకరించండి.

( కౌలు రైతులకు నేరుగా నష్టపరిహారం ఇవ్వాలి, వ్యవసాయోత్పత్తులపై వ్యాట్‌ను రద్దు చేయాలి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి, ధాన్యానికి గిట్టుబాటు ధరను వెంటనే ఇవ్వాలి, పంట నష్టపరిహారం చెల్లించని ప్రభుత్వం గద్దె దిగాలి ... అంటూ పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు.)

నిన్న దీన్ని గురించి దాదాపుగా మూడున్నర గంటలు చర్చించుకున్నాం . You come in different form again. I am appealing to all the Hon'ble Members, please co-operate. Yes, Minister for Finance.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) (మైకు లేదు): సార్, ధర్మ ప్రసంగాలు వద్దు, రైతుల గురించి ఏదైనా చెప్పేది వుంటే చెప్పండంతే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : రైతుల గురించే చెబుతారు, కొంచెం ఓపిక పట్టండి. మినిస్టర్ గారు చెప్పేది కొంచెం వినండి. యస్, మినిస్టర్ గారు చెప్పండి..

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః  అధ్యక్షా, ఈ రోజు సభ ప్రారంభమై దాదాపు రెండు గంటల ఏడు నిముషాలు అయింది.  ఆ రెండు గంటల ఏడు నిముషాలలో మనం కనీసం రెండు వ్యాఖ్యలు కూడా చర్చించుకున్న పరిస్థితి ఈరోజు లేదు.  తమరు అనేక దఫాలుగా గౌరవ సభ్యులను సహకరించమని కోరుతున్నారు.  ప్రభుత్వ పక్షంగా మేము కూడా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాం, ఇది ప్రశ్నోత్తరాల సమయం, శాసన సభ వ్యవహారాలను సమగ్రంగా నిర్వహించుకుందామని.  ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం అనేక సమస్యలు చర్చించుకోవలసిన అవసరం వుంది.  ఈ రోజు శాసన సభలో జరిగే చర్చల ఫలితాలు మాకు ఉపయోగపడతాయని కోట్లాది మంది ప్రజలు మనల్ని చూస్తున్నారని తమరి ద్వారా విజ్ఞప్తి చేశాం .  మళ్లీ ఒకసారి గౌరవ సభ్యులను తమరి ద్వారా కోరుతున్నాం, వాళ్లు చేసే డిమాండ్లలో ప్రతి చిన్న విషయాన్ని స్థూలంగా మనం నిన్న చర్చించడం జరిగింది.  ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు గానీ, అనేక పక్షాల నాయకులు గానీ, గౌరవ శాసన సభ్యులలో మా వైపు వాళ్లు అందరూ కూడా రైతుల పరంగా తీసుకోవలసిన చర్యల గురించి, అలాగే గడచిన 2010 సంవత్సరంలో జరిగిన నష్టాల గురించి వాళ్ల కన్‌సర్న్‌ను వ్యక్తం చేయడం జరిగింది.  జరిగిన నష్టాన్ని బేరీజు వేసుకోవడం జరిగింది.  ప్రభుత్వపరంగా సివిల్ సప్లైస్ శాఖా మంత్రి గారు స్పష్టమైన సమాధానాలను చెప్పడం జరిగింది.  వారితోబాటు శాసన సభా నాయకుడిగా గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంది, ఏ విధంగా ఈ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడానికి పని చేస్తోంది, నిధుల విడుదల దగ్గర నుంచి అన్ని విషయాల గురించి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు శాసన సభలో చెప్పడం జరిగింది.  దాని తర్వాత ప్రతిపక్షాలకు మళ్లీ మీరు అవకాశం ఇచ్చారు.  వాళ్లు కొన్ని సందేహాలను లేవనెత్తారు.  వాళ్లు లేవనెత్తిన సందేహాలన్నింటికీ కూడా మళ్లీ ముఖ్యమంత్రి గారు, సివిల్ సప్లైస్ శాఖామంత్రి గారు ఇద్దరూ కూడా సమాధానం చెప్పడం జరిగింది.  చెప్పిన తర్వాత ఈ సమస్య ముగిసిపోయిందని మీరు సభను వాయిదా వేశారు.  తర్వాత తిరిగి వాళ్లు ఈ రోజు రెండవ దఫా శాసన సభా సమయాన్ని, కాలాన్ని ఈవిధంగా వృధా చేయడం సరైనది కాదు.  గౌరవ సభ్యులను మీ ద్వారా నేను కోరుతున్నదేమంటే – ఈ రోజుకు చెందిన లిస్టెడ్ ఎజెండా ఏదైతే వుందో ఆ ఎజెండాను పూర్తి చేయడానికి మీరందరూ సహకరించండి .

ఉ.11.10

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అన్ని విషయాలు చర్చించండి.  ప్రభుత్వం సిద్ధంగా ఉంది.  మీరు చెప్పే ప్రతి ఒక ప్రశ్నకు సమాధానాలు చెప్పడానికి ఈ రోజు ఉదయం నుండి మనలో అందరూ చర్చించాలని ఎదురు చూస్తున్నారు.  మీ వైపున ఉన్న శాసన సభ్యులే కాదు, మా వైపు ఉన్న శాసన సభ్యులకు సంబంధించిన అనేక ప్రశ్నలు వచ్చాయి.  ప్రతిష్ఠాత్మకంగా జరిగినటువంటి పేద, మధ్య తరగతి ప్రజల అవసరాల కనుగుణంగా జరిగిన రచ్చబండ కార్యక్రమం గురించిన ప్రశ్న కూడా ఈ రోజు ఉంది.  వీటన్నిటి మీద చర్చించే అవకాశం ఉంది.  ఈ రోజు ప్రజల సంక్షేమం కోసం మనందరం కలిసి పనిచేయాలి.  లిస్టెడ్ ఎజెండాకు కట్టుబడి శాసన సభ వ్యవహారాలను సజావుగా సాగడానికి సహకరించాలని మీ ద్వారా గౌరవ సభ్యులను అందరినీ కోరుతున్నాను.

(INTERRUPTIONS FROM TDP MEMBERS)

MR. DEPUTY SPEAKER: Government has already replied to you. నిన్న మనం మూడు గంటలు చర్చించుకున్నాము.  ఇటీజ్ నాట్ ప్రాపర్.

(అప్పటికే పోడియం వద్ద నిలబడిన టిడిపి సభ్యులు కొంతమంది రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. DEPUTY SPEAKER: All the questions are postponed.

The House is adjourned to meet tomorrow at 09.00 AM)

(The House then adjourned at 11.12 AM to meet again at 9.00 AM on Friday, the 11th March, 2011)